# 3 లేఖ



రమణి,
ఇంటి నం: 235/6145,
శ్రీవిద్యా కాలనీ,
పంత్ నగర్,
ముంబయి – 400075.
తేది : 10.12.2015

ప్రియమైన నాయనమ్మ, తాతయ్యలకు,

మీ మనమరాలు రమణి నమస్కరించి రాయుట. మీరు క్షేమముగా ఉన్నారని తలంచుచున్నాను. ఇక్కడ అమ్మ, నాన్న, చెల్లి అమృత, నేను క్షేమముగా ఉన్నాము.

నేను, చెల్లి బాగా చదువుకుంటున్నాము. డిసెంబరు 4వ తేదీన మా పాఠశాలలో ఆటల దినోత్సవము జరిగింది. లంగడి, తాడాట, పాటాటో పరుగు, గోనె సంచితో గెంతుట, ఖో–ఖో, సంగీత కుర్చీ మున్నగు ఆటల పోటీలు పెట్టారు. విద్యార్థులందరము వివిధ ఆటల పోటీలలో పాల్గొన్నాము. నేను గోనెసంచితో గెంతే పరుగు పందెంలో మొదటి బహుమతి పొందాను. అమృత వాళ్ళ జట్టు ఖో–ఖో ఆటలో మొదటి బహుమతి పొందారు. అంతేకాదు సంగీత కుర్చీ పోటీలో మా ఉపాధ్యాయురాలికి రెండవ బహుమతి వచ్చింది. ఈ కార్యక్రమానికి వచ్చిన అమ్మ, నాన్నలు ఎంతో సంతోషించారు. ఈ సంతోషాన్ని మీతో పంచుకోవాలని ఈ లేఖ రాస్తున్నాను.


ఈసారి వేసవి సెలవులకు మమ్మల్ని మీ దగ్గరకు తీసుకెళ్తానని నాన్న చెప్పారు. మీరు ఇచ్చే మామిడిపండ్లు, తాటి ముంజల కొరకు ఎదురు చూస్తున్నాము.

మీకు మా నమస్కారములు.

ఇట్లు,
మీ మనుమరాలు,
రమణి.

**చిరునామా:–**
శ్రీ సీతారామయ్య,
ఇంటి నం.: 287/36,
సురవరం వీధి,
పాల్వంచ,
ఖమ్మం జిల్లా,
తెలంగాణ రాష్ట్రం.

YC6EE5



## I. వినండి-సంభాషించండి.

1. నీవు ఎవరికైనా లేఖ రాశావా ?
2. నీకు ఏయే ఆటలంటే ఇష్టం ?
3. మైదానంలో ఆడే ఆటలేవో తెలపండి.

## II. కొత్త పదాలు నేర్చుకుందాం.

తలంచుట = అనుకొనుట, ఆలోచించుట;

పాల్గొనుట = పాలుపంచుకొనుట.

## III. చదవండి-చెప్పండి-రాయండి.

### అ. ఖాళీలు పూరించండి.

1. నేను, చెల్లి బాగా ________
2. మా పాఠశాలలో ________ దినోత్సవము జరిగింది.
3. ఈ సంతోషాన్ని మీతో పంచుకోవాలని ________ రాస్తున్నాను.

### ఆ. ఒక్క వాక్యములో జవాబులు రాయండి.

1. రమణి ఎవరికి లేఖ రాసింది ?
2. పాఠశాలలో ఆటల దినోత్సవం ఎప్పుడు జరిగింది ?
3. విద్యార్థులు ఏయే ఆటలలో పాల్గొన్నారు ?
4. రమణికి ఏ ఆటలో మొదటి బహుమతి వచ్చింది ?
5. ఎవరి జట్టుకు ఖో-ఖో ఆటలో మొదటి బహుమతి వచ్చింది ?
6. తాతగారు ఏమిస్తారని పిల్లలు ఎదురు చూస్తున్నారు ?

### ఇ. 3-4 వాక్యాల్లో జవాబులు రాయండి.

1. రామణి రాసిన ఆటల దినోత్సవ విశేషాలను వివరించండి.
2. మీరెప్పుడైనా తెలుగులో ఉత్తరం రాశారా? వివరించండి.

## IV. భాషను తెలుసుకుందాం.

### అ. సొంత వాక్యాల్లో ఉపయోగించండి.

1. పందెం
2. బహుమతి
3. పాల్గొనుట


### ఆ. నామవాచక, సర్వనామం, క్రియల్లో గీతగీచిన పదాలు ఏ భాషాభాగాలో గుర్తించండి.

1. <u>మీరు</u> క్షేమంగా ఉన్నారని తలంచుచున్నాను.
2. అమ్మ, నాన్న ఎంతో <u>సంతోషించారు.</u>
3. మీ మనుమరాలు <u>రమణి</u> నమస్కరించి రాయునది.


### ఇ. కింది వానికి వాచకము మార్చి రాయండి.

| | | | |
|---|---|---|---|
| ఉదా:- | నాయనమ్మ | – | తాతయ్య |
| | అమ్మ | – | ________ |
| | ________ | – | ఉపాధ్యాయుడు |
| | మనుమరాలు | – | ________ |
| | ________ | – | అన్న |

## V. సృజనాత్మకత




**సమాచార పేటిక తెరుద్దాం :- వామనగుంటలాట**



గుంటలలో చింతగింజలు పోస్తూ ఆడే ఆటను గురించి అంతర్జాలంలో తెలుసుకోండి